విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 21, జూన్ 2025

కార్మికులకు 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి

- కేంద్ర విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వంతపాడటం సిగ్గుచేటు
- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: కార్మికులకు 8 గంటలు ఉన్న పనివిధానాన్ని 10 గంటలకు పెంచుతూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి డిమాండ్ చేశారు.

శుక్రవారం ఏఐటియుసి రాష్ట్ర పిలుపులో భాగంగా అనంతపురం నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జె.రాజారెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న 8 గంటల పనివిధానాన్ని కేంద్రంలో నున్న ఎన్‌డియే ప్రభుత్వం మారుస్తూ లేబర్ కోడ్స్ తీసుకొస్తే దానికి వంతపాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల ముందు కార్మికుల పక్షపాతి అని చెప్పుకున్న కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్డీఏ ప్రభుత్వ నిజస్వరూపం బయటపడిం దన్నారు. 1886 లోనే 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని చికాగో నగరంలో ఉద్యమం జరిగిందని ఆ విజయం స్ఫూర్తిగా మేడే ని ప్రపంచ మంతా కార్మికులు పండుగలా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ప్రవర్తన కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఉందన్నారు. కేంద్రం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను పక్క రాష్ట్రాలైన కర్నాటక, తమిళ నాడు, కేరళ, తెలంగాణలు అమలుచేయమని చెబుతుంటే ఏపిలోని కూటమి ప్రభుత్వం మాత్రం దానికి భిన్నంగా ఉందన్నారు.

కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా లేబర్ కోడ్సు రద్దుచేయాలని పోరాటం చేస్తుంటే కూటమి ప్రభుత్వానికి కనబడలేదా అరి రాజారెడ్డి కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. 10 గంటల నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంత వరకూ ఉద్యమం కొనసాగు తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం రాజేష్ గౌడ్,నగర కార్యదర్శి వి.కృష్ణుడు, నగర అధ్యక్షులు చిరంజీవి, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామాంజనేయులు, రామకృష్ణ, ఆటో యూనియన్ జిల్లా కోశాధి కారి కృష్ణనాయక్, నగర అధ్యక్షులు దుర్గాప్రసాద్, మున్సిపల్ యూనియన్ నాయకులు వేణుగోపాల్, రామాంజనే యులు, తిరుమలయ్య, ప్రసాద్, మెడికల్ యూనియన్ నాయకులు నారప్ప, ప్రశాంత్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అక్బర్,ఆర్టీసీ పోర్టర్స్ యూనియన్ నాయకులు భాష పాల్గొన్నారు.

జులైన 9న దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి..

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.కేశవరెడ్డి పిలుపు

విశాలాంధ్ర-అనంతపురం: జూలై 9న బి కె ఎంయూ కార్మిక సంఘాల దేశవ్యాప్త గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.కేశవరెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.కేశవరెడ్డి జిల్లా అధ్యక్షులు టి.రంగయ్య ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య.రాష్ట్ర నాయకులు. వై ల్.రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో 2014 లో బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటినుండి కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల పొట్ట కొట్టే విధంగా పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో తిరోగమన సంస్కరణలు, విధానాలు అనుసరించడం చాలా దారుణమన్నారు. గత శతాబ్ద కాలంగా కార్మికులు సాధించుకున్న చట్టాలన్నీ రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టిందన్నారు. వాటిని నిర్బంధంగా అమలు జరపాలనే కేంద్ర ప్రభుత్వం దుర్మార్గపు చర్యలకు వ్యతిరేకంగా, రైతు నల్ల చట్టాలను రద్దుపరచి, మద్దతు ధర కల్పించాలని, ఉపాధి హామీని కాపాడాలన్నారు. ఉపాధి హామీలో 200 రోజులు పని దినాలు కల్పించి, రోజు కూలీ రూ.700 ఇవ్వాలన్నారు. కేంద్ర బడ్జెట్ లో 4 లక్షల 60 వేల కోట్లరూపాయలు ఉపాధి హామీకి కేటాయించాలని,ఉపాధి హామీని ఎత్తివేయాలనే కుట్రలను చేస్తూ, అనేక కొత్త జీఓలను తెస్తూ వ్యవసాయ కార్మికుల బతుకులతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఈ అంశాలు అన్నింటిపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారాలు ముమ్మరం చేసి సమ్మెకు సిద్ధం కావాలన్నారు. ఇప్పటి నుండే ఇతర వామపక్ష వ్యవసాయ కార్మిక సంఘాలతో కలిసి మాట్లాడి ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలన్నారు. మన సంఘం నాయకత్వం చొరవచూపి ఎటువంటి అలసత్వం వహించకుండా సమ్మె జయప్రదానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మికుల జిల్లా ఉపాధ్యక్షులు పెరుగు సంగప్ప జిల్లా సహాయ కార్యదర్శి ఎం బి.చిన్న రాయుడు. జీవనజ్యోతి బి.రమణ పాల్గొన్నారు.

యోగాంధ్ర కోసం పక్కా ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం: ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని పిటిసి గ్రౌండ్‌లో ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్వహించే యోగాంధ్ర జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ శనివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తుండగా, ఇందులో దాదాపు 5 వేల మంది పాల్గొనేలా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. గ్రౌండ్లో గ్రిడ్లను ఏర్పాటు చేసి అక్కడ గ్రిడ్ ఇన్చార్జిలను నియమించాలని, 25 మంది చొప్పున ఒక గ్రిడ్ ఏర్పాటు చేయాలని, దాదాపు 200 వరకు గ్రిడ్‌లు ఏర్పాటు చేయాలని, గ్రిడ్ ఇన్చార్జికి ప్రజలకు అందించేందుకు సర్టిఫికెట్స్, టీషర్ట్స్, క్యాప్స్ అందించాలని సూచించారు. డిఆర్వో, డీఆర్డిఏ పీడీ, డిఎంహెచ్ఓ వెన్యూ ఇన్చార్జిలతో సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రణాళిక చేసుకోవాలన్నారు. విశాఖపట్నంలో ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమాన్ని లైవ్ లింక్ ఇవ్వడం జరుగుతుందని, ఇందుకోసం ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమానికి హాజరైన వారికి స్నాక్స్, తాగునీరు అందించేందుకు వీలుగా కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 6,002 వెన్యూ ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని, జిల్లాలో 23 లక్షల మంది జనాభా ఉండగా, 10 లక్షల 88 వేల మంది వరకు రిజిస్ట్రేషన్స్ చేసుకున్నారన్నారు.

సైనిక్ వెల్ఫేర్‌కు తోడ్పాటు అందిస్తాం..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సైనిక వెల్ఫేర్ కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణదుర్గం నియోజకవర్గ సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే సురేంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.. ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ సైనిక్ వెల్ఫేర్ సభ్యులకు ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.. కార్యక్రమంలో సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సేకూరి అమరనాథ్, వైస్ ప్రెసిడెంట్ దత్తయ్య, ప్రధాన కార్యదర్శి సోమశేఖర్, సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, సభ్యులు శ్రీనివాస మూర్తి పాల్గొన్నారు.

పదవీ విరమణ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు కోన రాజారెడ్డి పదవీ విరమణ పొందిన సందర్భంగా శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతారామాంజనేయులు ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది, స్నేహితులు బంధువులు గ్రామస్తులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. విద్యార్థిలోని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని నింపే వాడే ఉపాధ్యాయుడని అంతటి గొప్ప ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం రాజా రెడ్డి అదృష్టమని ఆయన సేవలు కొనియాడారు.. ఎంఈఓలు కాసెప్ప,ధనలక్ష్మి, రిటైర్డ్ హెడ్మాస్టర్ భాస్కర రెడ్డి, విజయమ్మ పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే వారికే పదవులు : ఎమ్మెల్యే గుమ్మనూరు

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం సితార ఫంక్షన్ హాల్లో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు యువనేత పామిడి గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ అధ్యక్షతన గుంతకల్లు నియోజకవర్గం రెగ్యులర్ అబ్జర్వర్ తిమ్మయ్య చౌదరి గుంతకల్లు నియోజకవర్గం ఎలక్షన్ అబ్జర్వర్ పర్వీన్ భాను , గుంతకల్లు నియోజకవర్గం గ్రామీణ అబ్జర్వర్ పర్వాతనేని శ్రీధర్ బాబు,గుంతకల్లు పట్టణ అబ్జర్వర్, ఆవుల కృష్ణయ్య కేసీ హరి సమక్షంలో గుంతకల్లు పట్టణ, మండల సంస్థాగత కమిటీ నిర్మాణం ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పట్టణ, మండల అధ్యక్ష పదవుల ఆశవహుల నుండి అర్జీలను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులు పార్టీ పదవి ఆశించడంలో తప్పు లేదు పార్టీ ఎవరిని ఆదేశిస్తే వారికి పదవులు వరిస్తాయని ఎవరికి అధ్యక్షుడిగా పదవి వచ్చిన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. పదవులు అనేవి అలంకారం కోసం కాదని పార్టీ ఒక పదవి ఇచ్చిందంటే ఆ వ్యక్తి పార్టీ లో అందరినీ కలుపుకొని పోవాలన్నారు. ఇప్పుడు మీరు ఇచ్చిన అర్జీలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపుతామని ఆశవహులు ఎంతమంది వున్నా పదవి అనేది ఒకరికే వస్తుంది కాబట్టి ఎవరు బాధ పడకుండా పార్టీకి పని చెయ్యాలని ఇంకా రాబోయే స్థానిక ఎన్నికల్లో పదవులు రాని వారికి అవకాశం కల్పిస్తానని పేర్కొన్నారు. అభ్యర్థిగా ఎవరిని నిలబెట్టిన అందరు కలిసి పని చేసి విజయం సాధించాలని వైసీపీ పార్టీని భూస్థాపితం చేయాలని కోరారు. కార్యక్రమంలో గుత్తి పట్టణం మండల పామిడి పట్టణ, మండల టీడీపీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో సౌకర్యాలపై విజిలెన్స్ సభ్యుల ఆరా

విశాలాంధ్ర-ఉరవకొండ : పట్టణంలోని బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం ఎస్సీ ఎస్టీ డివిజనల్ మానిటరింగ్ విజిలెన్స్ సభ్యులు కౌకుంట్ల రవి, హరి ప్రసాద్ యాదవ్, మల్లికార్జున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంచార్జ్ ప్రిన్సిపల్‌ని కలిసి మౌలిక సదుపాయాలపై చర్చిం చారు. ఎంతమంది విద్యార్థినిలు ఉన్నారని వారందరికీ సరైన సదుపాయాలు ఉన్నాయా లేదా, టీచర్స్ కొరత ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజిలెన్స్ సభ్యులు విద్యార్థినిలు వద్దకు నేరుగా వెళ్లి టీచర్స్ సరిగా చదువు చెబుతున్నారా అలాగే ఉదయం మధ్యాహ్నం రాత్రి భోజనం కడుపు నిండా అన్నం పెడుతున్నారా.. మీకు ఎటువంటి ఇబ్బందులు ఏవైనా ఉంటే మాకు చెప్పాలని, తగిన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వంటగదిని కూడా పరిశీలించారు. భోజనం పప్పు, కర్రీ, పెరుగు పరీక్షించారు. ఇంచార్జ్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇంతకుముందు కేర్‌టేకర్స్ ఉండేవారని ప్రస్తుతం వారు లేనందువలన ఆభారం ఇక్కడ పనిచేస్తున్న టీచర్స్ పైనే పడుతున్నదని అలాగే శివరామిరెడ్డి కాలనీ చివరి నుండి గురుకుల పాఠశాల వరకు కరెంటు స్తంభాలు ఉన్నాయి కానీ లైట్లు లేవని, స్కూలుకు మట్టి రోడ్డు ఉన్నందున వర్షాకాలం రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంటుందని వివరించారు. శివరామిరెడ్డికాలని నుండి మా స్కూల్ వరకు సిమెంట్ రోడ్డు నిర్మించాలని కోరగా ఉన్నతాధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని విజిలెన్స్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ రామాంజనేయులు బుడబుక్కల గోపాల్ యం.కేశవరాజు పాల్గొన్నారు.

పుట్లూరు తహసీల్దార్‌ను నియమించండి

సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య

విశాలాంధ్ర-శింగనమల(పుట్లూరు) : పుట్లూరు మండలానికి తాహసిల్దార్ లేనందున విద్యార్థులు ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించాలని శుక్రవారం సీపిఐ పుట్లూరు మండల కార్యదర్శి మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. మండలంలో తాహసిల్దార్ బదిలీ అయ్యి దాదాపు పది రోజులు అవుతున్నా తసిల్దార్‌ను నియమించకపోవడం దారుణమని, రైతులు, ప్రజలు, విద్యార్థులు, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పిల్లలను స్కూళ్ళల్లో చేర్పించేందుకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకోసం విద్యా ర్థులు, మండల వ్యాప్తంగా రైతులు వారి వారి సమస్యలపై తాహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు, అధికారులు ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి పుట్లూరు మండలానికి తాహసీల్దార్‌ను నియమించాలని కోరారు.

అతిసారం ప్రమాదకరం..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : అతిసారం వ్యాధి ప్రమాదకరమని పీహెచ్సీ వైద్యాధికారిణీ శ్రీలక్ష్మీ తెలిపారు. శుక్రవారం బొమ్మనహాళ్లో డయేరియా నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణీ మాట్లాడుతూ అతిసారం నివారణకు ప్రతి ఒక్కర సబ్బు, నీటితో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, సురక్షితమైన తాగునీటిని వాడాలని, పిల్లలకు సమయానుసారంగా రోటావైరస్, తట్టు టీకాలు వేయించాలని, పిల్లలకు విటమిన్-ఏ సిరప్ తాగించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఎల్లప్పుడూ మరుగుదొడ్డినే ఉపయోగించాలని సూచించారు. బిడ్డకు మెదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే పట్టించాలని, ఏడవ నెల నంచి అనుబంధ ఆహారం ఇవ్వాలన్నారు. నీళ్ల విరేచనాలు అయితే ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రలతో 14 రోజుల పాటు తప్పనిసరిగా చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ ఈశ్వరయ్య, సూపర్వైజర్ యుగేంధర్, రుక్మిణీ, ఏఎన్ఎంలు భాగ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీ పెండింగ్ ఉన్నవారు వెంటనే చేయించుకోవాలి..

-జేడీఏ ఉమామహేశ్వరమ్మ

విశాలాంధ్ర-రాప్తాడు : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద జమ చేయనున్న మొత్తానికి అర్హులైన రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలని జెడిఏ ఉమామహేశ్వరమ్మ సూచించారు. రాప్తాడు, మరూరు రైతు సేవా కేంద్రాలను శుక్రవారం సందర్శించి రైతులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న విత్తన వేరుశెనగ కాయలను ఖరీఫ్‌లో పంటలు సాగు చేసేందుకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ఏ విధమైన సాంకేతిక సలహాలు అవసరమైనా వ్యవసాయ అధికారులు సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. అనంతరం రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు విత్తన వేరుశెనగ కాయలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు మండల వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య, ఏఈఓ రంజిత, వీఏఏ శ్రీనివాసులు, వీహెచ్ఎలు సోనీ, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

అనంత మహిళా సమాఖ్య కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అనంత నగర మహిళా సమాఖ్య నూతన కమిటీని శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో మహిళలపై అత్యాచారాలు అధికమైనాయని వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని ప్రస్తుతం ఎన్నుకోబడిన కమిటీ ప్రజాస్వామ్య పద్దతిలో ఆందోళన చేయాలని కోరారు. నగర అధ్యక్షులుగా యశోద, కార్యదర్శి జానికీలతో పాటు మరి కొందరిని కమిటీ సభ్యులుగా ఎన్నుకొన్నట్లు పద్మావతి తెలిపారు. ఎన్నికైన వారు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పద్మావతి కోరారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు పార్వతీ ప్రసాదు, కమ్మక్క, కుళ్లాయమ్మ పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం..

విశాలాంధ్ర-రాప్తాడు : మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య చికిత్సలు తీసుకుంటున్న గర్భిణులు, బాలింతలకు తహశీల్దార్ పి.విజయకుమారి ఆధ్వర్యంలో రెవెన్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. బాలింతలు, గర్భిణీలు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవాలన్నారు. మాతా శిశు మరణాలు జరగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ శివక్రిష్ణకు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ శివప్రసాద్, సూపర్వైజర్లు అరుణ నరసింహ, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్, ఫార్మసిస్టు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

యోగా దినోత్సవాన్ని జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చారిత్రాత్మకంగా తలపెట్టిన 11వ యోగ దినోత్సవాన్ని కూటమి నేతల సమన్వయంతో విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా వేదికలో ఆయన మాట్లాడుతూ యోగా శిబిరం స్థానిక కరణం చిక్కప మైదానంలో ఉంటుందని, అందరూ తెల్ల దుస్తులు ధరించి పాల్గొనాలని కోరారు.

అప్పుల బాధ తాళలేక యువ రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-ఉరవకొండ : మండలంలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన యువరైతు అంజనేయులు (22) అప్పుల బాధ తాళలేక శుక్రవారం ఇంట్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు స్నేహితులు హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు ధృవీకరించారు. ఆంజనేయులుకు రూ.10 లక్షల అప్పు ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వీట్‌కు ఇంటర్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-కణేకల్లు: ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్ లో కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న అమీనా ఫీజా 970 మార్కుల సాధించి జిల్లా స్థాయిలోనా ఎంపీసీ గ్రూపులో టాపర్‌గా నిలిచింది. అంతే కాకుండా వీట్ వేలూరు ఇన్‌స్టిటూట్ ఆఫ్ టెక్నాలజీ అమరావతికి అమ్మాయిల విభాగంలో సెలెక్ట్ అయ్యింది. అబ్బాయిల విభాగంలో సర్ఫస్వలి కూడా వేలూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అమరావతికి సెలెక్ట్ అయ్యాడు. వీరికి ప్రభుత్వమే ఉచితంగా విద్య స్కాలర్షిప్ వసతి సౌకర్యం నాలుగు సంవత్సరాల పాటు అయ్యే ఖర్చులను భరిస్తుంది.

ప్రభుత్వ పాలనలో రెవెన్యూ శాఖ పాత్ర కీలకం

విశాలాంధ్ర-గుంతకల్లు: రైతులు ప్రజలతో నిరంతరం మమేకమై రెవెన్యూ శాఖ పని చేస్తేనే మంచిపేరు వస్తుం దని గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. రెవెన్యూ దినోత్సవం సందర్భంగా గుంతకల్ తహసీ ల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసులు, గుంతకల్ తహసీల్దార్ రమాదేవి, రిటైర్డ్ తహసీల్దార్లు చలపతి, ఈవో రాముడు, సరస్వతి, శివప్రసాద్, ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా ఈడీటీ రీ సర్వే ఎమ్మార్వో రాజ్ కుమార్ వ్యవహరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్బర్ పరిపాలనలో తహసీల్దార్ అనే పదం వచ్చిందని.. ఆయన మంత్రికి తహసీల్దార్ అనే పేరు వచ్చిందన్నారు. ప్రధానంగా తెల్లదొరల్లో అగ్రగన్యుడు థామస్ మన్రో రాయలసీమ ప్రజలకు ఆపద్బాంధవుడని, రైతు వారి వ్యవస్థను తీసుకొచ్చిన ఆ గొప్ప వ్యక్తి.. సమాధి మన జిల్లాలో గుత్తి కోటలో ఉన్నదని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో భక్త రామదాసు కూడా తహసీల్దార్‌గా పని చేసిన మహా వ్యక్తిని స్ఫూర్తిగా తీసుకోవాలనిపిలుపునిచ్చారు. రిటైర్డ్ తహసీల్దార్లను శాలువా పూలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో నారాయణస్వామి, సిఎస్ డిటి సుబ్బలక్ష్మి, ఆర్ఐలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధి రెవెన్యూ పాలన

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శేషారెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ డే సమావేశం జరిగింది. తహసీల్దార్ శేషారెడ్డి, మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధి లాంటిది అన్నారు, ఏపీరైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్పయాదవ్‌లు మాట్లాడుతూ రెవెన్యూ సేవల్లో ముఖ్యంగా భూతగా దాలు, రస్తా సమస్యలు, గట్టుతగాదాలు, పిల్లల సర్టిఫికెట్లు, కోర్టు అంశాలలో కీలకమైన ప్రాధాన్యత ఉంటుందన్నారు. కార్యక్రమములో రెవెన్యూ అధికారులు,సీపీఐ మండలకార్యదర్శి మధుయాదవ్, రైతులు పాల్గొన్నారు.

రెవెన్యూ సేవలకు సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: మండల కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎమ్మార్వో మహబూబ్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖలో నిష్ణాతులుగా పేరుపొందిన థామస్ మన్రో, కంచర్ల గోపన్న సేవలను గుర్తుకు చేసుకుంటూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూమి రికార్డుల నిర్వహణ, పన్నుల వసూలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రెవెన్యూ సిబ్బంది పాత్ర కీలకమని వక్తలు గుర్తు చేశారు. అనంతరం రెవిన్యూ శాఖలో పనిచేసిన విశ్రాంతి ఉద్యోగి పాటిల్ చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో పారదర్శకంగా పనిచేసిన వారి సేవలను గుర్తించి ప్రశంసా పత్రాలను అందించి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ వేడుకల్లో డిప్యూటీ తహసీల్దార్ బోగన్న గౌడ్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ అశ్వర్థ, మహమ్మద్ షఫీ, సర్వేర్ రత్నాకర్ గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగి విజ్ఞానాన్ని పెంచుకోవాలి

విశాలాంధ్ర-రాప్తాడు : రెవెన్యూలో ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తహసీల్దార్ పి.విజయకుమారి అన్నారు. రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ ప్రతి రెవిన్యూ ఉద్యోగి విజ్ఞానాన్ని పెంపొందించుకొని విధులు నిర్వహిస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయన్నారు. సీఎస్డీటీ జ్యోతి, 40ఏళ్లుగా వీఆర్ఏగా ఉత్తమ సేవలు అందిస్తున్న తిమ్మయ్యకు, వీఆర్ఓలు చక్రధర్, సాయిమనోజ్, ప్రశంసాపత్రాలు అందజేయగా రిటైర్డ్ డీటీ రామాంజనేయులును పూలమాలతో సన్మానించారు. టీడీపీ నాయకులు కుంటిమద్ది ఆనంద్, బైటీన్ ప్రసాద్, డీటీ చెన్నకేశవులు, ఈడీటీ సువర్ణ, సర్వేయర్ రామాంజనేయులు, ఆర్ఐ కరుణాకర్, వీఆర్ఓలు పాల్గొన్నారు.

ప్రజాసేవలో రెవెన్యూ కీలకమైన వ్యవస్థ.

విశాలాంధ్ర-తాడిపత్రి : ప్రజాసేవలో రెవెన్యూ వ్యవస్థ కీలకమని ఇంచార్జ్ తహసీల్దార్ సోమశేఖర్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఉన్న రెవెన్యూ భవన్లో ఇన్చార్జి తాసిల్దార్ సోమశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నాయుడు మాట్లాడుతూ గ్రామంలోని హద్దులను, కులాలను గ్రామ రెవెన్యూ సిబ్బంది ద్వారా నిజ నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. గతంలో కరణం, రెడ్డి వ్యవస్థ నుండి ప్రస్తుతం సచివాలయాలు ఉన్నప్పటికీ రెవెన్యూ వ్యవస్థ ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. ముఖ్యంగా పై అధికారులు రెవెన్యూ సిబ్బంది పని ఒత్తిడి తగ్గించాలని ఉన్నతాధికారులను కోరారు. కార్యక్రమంలో సిఎస్డిటి మల్లేష్ ప్రసాద్, ఎన్నికల ఉప తాసిల్దార్ నాగేంద్రప్రసాద్ వీఆర్వోలు పాల్గొన్నారు.

ముందుండేది రెవెన్యూ శాఖ..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం తహసీల్దార్ మునివేలు ఆధ్వర్యంలో రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా తొలుత రెవెన్యూశాఖ స్పందించి సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సింగల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ జడ్పీటీసీ వాణిజగన్నాదొడ్డి, టీడీపీ నాయకులు పయ్యావుల అనిల్ పయ్యావుల నాగరాజు, సర్వేయర్ రవితేజ, అరా బాలక్రిష్ణ, వీఅర్ఓలు సుజాత, శృతి, యుగందర్, రామున్న పాల్గొన్నారు.

పనితీరుకే ప్రజలు పట్టం కడతారు..

విశాలాంధ్ర-కణేకల్లు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ బ్రహ్మయ్య అధ్యక్షతన రెవెన్యూ డిపార్టుమెంటు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ శాఖ సేవలను వివరిం చారు. రిటైర్డ్ అయిన మాజీ తహశీల్దారు బాలకృష్ణను ఘనంగా సన్మానించారు.. అలాగే పనితీరు మంచిగా కనబరచిన రెవెన్యూ కార్యాలయ సిబ్బంది రాజు, గ్రామ రెవెన్యూ అధికారులు పవన్‌కుమార్, రుద్రప్ప, సమర్ శేఖర్, శ్రీరాములు, రామ్మూర్తి, ఆపరేటర్ లింగప్ప, అనిల్, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com కర్నూలు, శనివారం 21, జూన్ 2025

తాగునీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి..

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువు బీసీ కాలనీలో గత కొంత కాలంగా తాము తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి పరిష్కారం చూపారు. బీసీ కాలనీలో నిర్మించిన సత్యసాయి వాటర్ ట్యాంక్‌ను శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తాగునీటికి ఇబ్బందులు ఉన్నచోట ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని లేదా నూతన బోరు తవ్వకం చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కొత్త చెరువు బీసీ కాలనీలో స్థానిక ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల సమస్యలపై తక్షణం పరిష్కారం చూపాలని స్థానిక ఎంపిడిఓ నటరాజ్ కు సూచించారు. అలాగే కాలనీలో డ్రైనేజ్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. టిడిపి పార్టీలోకి కొత్తచెరువుకు చెందిన పెద్దన్న , అంజనేయులుకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పత్తి చంద్రశేఖర్, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాధా,టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు మాణిక్యం బాబా, రమేష్ రెడ్డి, సుబ్రమణ్యం, బైరాపురం సర్పంచ్ రవి, టీడీపీ నాయకులు ఆర్ నాగేంద్ర, సైకిల్ షాప్ బాబా, ఇద్రైతుల్లా, బైరాపురం లక్ష్మీనారాయణ, ఎంపీడీవో నటరాజు, మేజర్ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ జేఈ ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు..

- మాజీమంత్రి పల్లెపై ఆరోపణలు తగవు
- ఏపి అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ భూక్యా ఖాలేనాయక్

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయడంలో కూటమి ప్రభుత్వం విజయవంతమైందని ఏపి అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భూక్యా ఖాలేనాయక్ స్పష్టం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఉచిత గ్యాస్ పంపిణీ పథకం, తల్లికి వందనం పథకాలను పారదర్శకంగా ప్రజలకు అందించి అన్ని వర్గాల మన్ననలు కూటమి ప్రభుత్వం పొందిందన్నారు. పోలవరం, అమరావతి రాజధాని అభివృద్ధి పనులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, కూటమి నేతల సమన్వయంతో పనులను శరవేగంగా పూర్తి చేయించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పంటల సాగుకు రైతులకు పెట్టుబడి నిధి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలో అమలు లోకి రానున్నట్లు తెలిపారు. అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుంచి పుట్టపర్తి మున్సిపల్ అభివృద్ధికి రూ.115 కోట్లు నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనకు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కృషితో జిల్లాలో ఆపిల్ సెల్ పరిశ్రమ ఏర్పాటుతోపాటు, ఓడిసి, అమడగూరు, నల్లమాడ మండలాల యువతకు త్వరలో గార్మెంట్స్ పరిశ్రమలు అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డిపై ఇటీవల వచ్చిన ఆరోపణలు పూర్తి అర్థరహితం అని పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సేవే కర్తవ్యంగా పనిచేస్తున్న ఆయన్ను చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. సమవేశంలో వెంకటాపురం ఎంపిటిసి సభ్యులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు నిరంతరం పోరు

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య

విశాలాంధ్ర-సోమందేపల్లి: ప్రజా సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరిపై కమ్యూనిస్టు పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య పేర్కొన్నాడు. మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో శుక్రవారం సిపిఐ మండల కార్యదర్శి బాలస్వామి అధ్యక్షతన 8వ మండల మహాసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి వేమయ్య, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటమయ్య పాల్గొన్నారు. ముందుగా మహాసభ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ సర్కిల్లో ఏర్పాటు చేసిన సిపిఐ పార్టీ జెండా జెండా వద్ద స్తూపం దగ్గర జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు చరిత్ర ఉన్న పార్టీ అని ప్రజా సమస్యలపై సుదీర్ఘ పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిందన్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టిందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి అయినప్పటికీ సూపర్ సిక్స్ పథకాల అమలులో జాప్యం జరుగుతుందని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ లో అమలు చేసిన గ్యాస్ సబ్సిడీ ఒక నెల మాత్రమే లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం వేయడం జరిగిందని, అదేవిధంగా ఈ వారంలో అమలు చేసిన తల్లికి వందనం పథకంలో సగానికి పైగా లబ్ధిదారులకు డబ్బులు పడలేదని కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, అన్నదాత సుఖీభవ పథకమైన కుటుంబంలో ఎంత మంది రైతులు ఉన్నా అందరికీ వర్తించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, పథకాల అమలులో కోతల వేయడానికి సిద్ధంగా ఉన్న కూటమి ప్రభుత్వం గ్రామాలలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి ఇంటింటి మద్యం అందిస్తుందని ఎద్దేవ చేశారు. ప్రతి హామీని అమలు చేయాలని గ్రామాలలో పేదలకు 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు, ప్రభుత్వ భూముల్లో సాగులో ఉన్న రైతులకు పట్టాదారు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ నిధులలో కోతల పెడుతుందని ఉపాధి హామీ పథకం లో 200 పని దినాలు కల్పించి 600 రూపాయలు వేతనం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం నూతన మండల శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. మండల కార్యదర్శిగా రాజగోపాల్, సహాయ కార్యదర్శి లు గా అంజనమ్మ, చాంద్ భాష, కార్యవర్గ సభ్యులుగా శిలా నారాయణస్వామి, గంగరాజు, బాబ్జాన్, శ్రీకాంత్, ఆంజనేయులు, భూదేవి, బేబీ, చంద్ర ,నాగరాజు, ముబారక్ ,నవీన్, బాబాజాన్, నియామకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, తదితర సిపిఐ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థుల తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-గోరంట్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కానుక విద్యార్థులకు అందజేయడానికి మంగళవారం గోరంట్ల మండలం బూదిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసినటువంటి గోరంట్ల మండల తెలుగుదేశం కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి కి త్రాగు నీటి సమస్య పరిష్కారం చేయాలని కోరారు,దీంతో వెంటనే మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి ఆదేశాలతో బూదిలి హైస్కూల్‌లో బోరు వేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామాంజనేయులు, మాజీ సర్పంచ్ నరేష్, ఉత్తమ రెడ్డి, నిమ్మల శ్రీధర్,మహేంద్ర, పంచాయతీ కార్యదర్శి జైపాల్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ విక్రమ్ గౌడ్, తెలుగుదేశం వేట్టి రామచంద్ర, బ్రహ్మాచారి, హుస్సేన్ పూజలు నిర్వహించారు.

కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-కదిరి : కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యం (35) టెట్రా ప్యాకెట్లను అమ్ముతున్న ఆంజనేయులను అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ డివి నారాయణ రెడ్డి తెలిపారు. తమకు రాబడిన సమాచారం మేరకు శుక్రవారం కుటాగుళ్ల ఎస్సీ కాలనీలో తనిఖీ చేయగా ఆంజనేయులు(34) కర్ణాటక రాష్ట్రంలోని వేరు వేరు ప్రాంతాల నుండి అక్రమంగా మద్యాన్ని బస్సుల ద్వారా తెచ్చుకొని అమ్ముతుండగా(20) 90 ఎంఎల్ బెంగుళూరు బ్రాందీ, 180ఎంఎల్ టెట్రా పాకెట్స్, (15) బెంగుళూరు బ్రాందీ, బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని కేసు రిజిస్టర్ చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి..

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని చిన్నగానిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన వెంకట లక్ష్మమ్మ, సంజీవ్ దంపతులు గొర్రెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గురువారం సాయంత్రం గొర్రెల మందను లోనికి తోలి గొర్రెల కాపరి నిద్రిస్తున్న సమయంలో కుక్కలు గుంపుగా ఏర్పడి మందుపై ఒక్కసారిగా దాడి చేసి 15 గొర్రెల పొట్ట గొంతు భాగాలను కొరికి వేసి చంపేశాయి. గొర్రెల కాపరులు తమకున్న ఒక్కగా నొక్క జీవనోపాధిని కోల్పోయామని దంపతులు కన్నీరు అన్నిరయ్యారు. ప్రభుత్వం తరపున పరిహారం ఇవ్వాలని కోరారు.

సామూహిక యోగాంధ్రలో పాల్గొననున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నంబులపూలకుంట: తిమ్మమ్మ మర్రిమానులోని చిల్డ్రన్స్ పార్క్ లో శనివారం సామూహిక యోగాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరవుతారని ఎంపీడీవో పార్థసారథి,తహసీల్దార్ దేవేంద్ర నాయక్ పేర్కొన్నారు. వారు పార్క్ ఆవరణమును శుక్రవారం పరిశీలించారు. ఉదయం 6 గంటల నుండి యోగా కార్యక్రమం ప్రారంభమవుతుందని, తెలిపారు. అన్ని శాఖల అధికారులు రావాలన్నారు.

ఉపాధి హామీ పనులను వ్యవసాయ పనులకు అనుసంధానం చేయండి..

విశాలాంధ్ర-గుడిబండ: మండల వ్యాప్తంగా 13 పంచాయతీ గ్రామాల్లో చేపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను రైతుల వ్యవసాయ పనులకు అనుసంధానం చేయాలని గుడిబండ సర్పంచ్ కరుణాకర్ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాధమ్మ మరియు ఎంపీడీవో కేశవరెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులకు కూలీలు దొరకక రైతులు పంటలు పండించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతూ వ్యవసాయ పనులు నిలిపివేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారి వీర నరేష్ మాట్లాడుతూ రైతులు రాగి విత్తనాలను సరఫరా చేస్తామని అంతర పంటగా రైతులు తమ పొలాల్లో విచ్చుకోవడం వల్ల మంచి దిగుబడి వస్తుందని ఎకరాకు నాలుగు కిలోలు విత్తుకోవాల్సి ఉంటుందని ఒక్కోలు రకం రాగి విత్తనాలను అందిస్తామన్నారు. ఏపీవో జగదీష్ మాట్లాడుతూ ఐదు ఎకరాల లోపు ఉన్న రైతుల పొలాల్లో ఫారం ఫండ్స్ ఏర్పాటు చేస్తామని అవసరమున్న రైతులు తమ పొలాల పట్టాదారు పాసుపుస్తకం జాబ్ కార్డు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లకు అందించాలన్నారు. పి.సి.గిరి సర్పంచ్ యంజర్ గౌడ్,మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పశువులకు అవసరమయ్యే త్రాగునీటి తొట్టెలను ఏర్పాటు చేయాలని తొట్టెకు నీళ్లు అందించడానికి సర్పంచులు అందరు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజునాయక్, వైస్ ఎంపీపీ, అన్ని శాఖల అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న బూత్ కన్వీనర్...

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని రవీంద్ర గత పది సంవత్సరాలుగా పలు పత్రికలలో, యూట్యూబ్ చానల్స్‌లో రిపోర్టర్‌గా విధులు నిర్వహిస్తూ గురువారం ఉదయం 10 గంటల సమయంలో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం వద్ద అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మరణించాడు, మృతునికి ఒక కుమారుడు, ఒక కుమార్తె, భార్య కలరు. కుటుంబ యజమాని రిపోర్టర్ రవీంద్ర మరణించడంతో పిల్లలు తమ విద్యాభ్యాసం, జీవనోపాధి ఏమిటని కన్నీటి పర్యాంతమయ్యారు. విషయం తెలుసుకున్న 221 వ బూత్ కన్వీనర్ భజంత్రీ నరసింహమూర్తి తన స్నేహితులతో కలిసి మృతుని దాహన సంస్కారాల కోసం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మృతి చెందిన రిపోర్టర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, కుటుంబీకులు కోరారు.

రైతు సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ డే..

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని రైతుల పరిష్కారం కోసమే రెవెన్యూ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, భూరీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవిన్యూ దే కార్యక్రమాన్ని నిర్వహించారు, రైతులకు సంబంధించిన భూవివాదాలు సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారంలో అత్యంత ప్రతిభ కనబరిచి సిబ్బందికి కమాండేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ పణి కిషోర్ వీఆర్వోలు త్యాగరాజస్వామి, రామన్న,రాజు,తిప్పేస్వామి,నేత్రావతి, దీపారాణి పాల్గొన్నారు. రెవెన్యూ దే కార్యక్రమానికి జడ్పిటి ఉమేష్ పాల్గొన్నారు.తహశీల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో కొంతమంది రైతులు ఇప్పటివరకు సర్వేలు కూడా చేయించుకోలేదని వెబ్లాండ్ లోని రైతులు తమ భూములను సర్వే వెంటనే చేయించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు, జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పని చేసిన తహసీల్దార్ సమస్యలను పరిష్కరించకుండా పోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత భూ సమస్యలు అన్నీ కూడా రెవెన్యూ అధికారులు పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసీ ఉమేష్ కన్వీనర్ కుమారస్వామి మార్కెట్ డైరెక్టర్ లు శిల్ప కేంచు యాదవ్, శివ రాములు, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్ ఎంపీటీసీ సభ్యులు జయమ్మ సురేష్ పాల్గొన్నారు.

ఘన సత్కారం..

విశాలాంధ్ర-నంబులపూలకుంట: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దేవేంద్ర నాయక్ అధ్యక్షతన రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పదవీ విరమణ పొందిన వీఆర్వో జి ఓబుళరెడ్డి,ప్రస్తుతం వీఆర్ఏగా పనిచేస్తున్న రూపను ఘనంగా సత్కరించారు. ఆర్ ఐ శ్రీధర్,విఆర్వోలు రఘు,దీపికా, అనూష, శకుంతల పాల్గొన్నారు.

రెవిన్యూ సమస్యలను పరిష్కరించుకోండి

విశాలాంధ్ర-అగళి : మండలంలోని రైతులు భూ సమస్యలను ఉంటే అధికారులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తహసీల్దార్ సుబ్బారావు తెలిపారు..స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం

అనాథలకు అన్నదానం

విశాలాంధ్ర-గోరంట్ల : గోరంట్ల మండల తహసిల్దార్ జీ.మారుతి ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది వీఆర్ఓ, వీఆర్ఏలతో తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డే వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు, అనంతరం చింతమనుపల్లి వద్ద గల మంజుల చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసి తహసిల్దార్ మారుతి మరియు రెవెన్యూ సిబ్బంది స్వయంగా భోజనం వడ్డించారు,

ఘనంగా రెవెన్యూ డే..

విశాలాంధ్ర-రొళ్ల: స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డే తహసిల్దార్ షేక్షావలి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మండలంలోని విశ్రాంత ఉద్యోగులు,గ్రామ పెద్దలు డీలర్లు, వీఆర్వోలు నాయుకులు హాజరయ్యారు. 1985లో నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజల వద్దకే పాలన తీసుకో వెళ్లాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను మండలాలకు రెవెన్యూ వ్యవస్థ తెచ్చారన్నారు. విశ్రాంత తహసీల్దార్ రంగప్ప,డివైఎస్ నరేంద్రబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి టిడిపి మండల కన్వీనర్ దాసిరెడ్డి పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ నేరం : ఆర్డీఓ...

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన సమావేశమును ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం వారికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లా డుతూ సమాజంలో భ్రూణ హత్యలు లింగ నిర్ధారణ వలన ఆడ శిశువుల జనన రేటు గణనీయంగా పడిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలో లింగ నిర్ధారణ చేసినట్లు ఫిర్యాదులు అందితే, సదరు ఆసుపత్రులను, స్కానింగ్ సెంటర్లపై వెంటనే కఠిన చర్యలతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ విషయమై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. డివిజన్ పరిధిలోని వైద్యశాఖ అధికారులు, ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం వైద్యులు పాల్గొన్నారు

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుట్టూరులో 8 సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఉపాధ్యాయులు మాధవి, ప్రసూన, వెంకట రెడ్డి, రవికుమార్, తిప్పే స్వామి, కళ్యాణ్ జూనియర్ అసిస్టెంట్ వారిని శుక్రవారం ఘనంగా సత్కరించారు. .ప్రధాన ఉపాధ్యాయులు నాగార్జున వారి సేవలను.కొనియాడారు,

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేద్దాం : కమిషనర్

విశాలాంధ్ర-కదిరి: అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ కమిషనర్ కే.కిరణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 6 గంటలకు జరిగే యోగాంధ్ర దినోత్సవంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా, వైస్ చైర్మన్లు సుధారాణి, రాజశేఖర ఆచారి హాజరవుతారని వెల్లడించారు.

ఇద్దరికి సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం

మంత్రి సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం నియోజకవర్గంలోని ఇద్దరికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశామని మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం బాలాజీ నగరుకు చెందిన చింతా వాసుదేవ చికిత్స కోసం దరఖాస్తు చేసుకోగా రూ.6 లక్షలు మంజూరు చేశామని, ప్రస్తుతం చింతా వాసుదేవ స్విమ్స్ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. అదేవిధంగా ముదిగుబ్బ మండలంలోని చాకలి ఆంజనేయులు సెల్లు లేటెస్ట్ సమస్యతో బాధపడుతుండగా వారికి కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.2 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. చాకలి ఆంజనేయులు గుంటూరులోని ఆంధ్ర హాస్పిటల్ మదర్ చైల్డ్, ఏఎంపీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ప్రజల వైద్య సహాయానికి ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

మంత్రి పాదయాత్ర తాత్కాలిక వాయిదా..

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 22 వ, 23వ తేదీల్లో ధర్మవరం పట్టణంలోని అన్ని ప్రాంతాలలో మంత్రి సత్యకుమార్ పాదయాత్ర వాయిదా పడిందని నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర నాయకత్వం ఆవిష్కరించిన సుపరిపాలన బహిరంగ సభ ఈనెల 23న అమరావతిలో ఉన్నందున మంత్రి అక్కడ పాల్గొనవలసి ఉండడంతో పాదయాత్రను తాత్కాలికంగా వాయిదా వేయాల్సిన పరిస్థితి వచ్చిందని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ నెల 22వ తేదీన మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటారని.. ప్రజలు నేరుగా కలుసుకొని తమ అభిప్రాయాలు ఏవైనా సమస్యలు ఉన్నచో తెలియజేయవచ్చునని స్పష్టం చేశారు. పాదయాత్రకు సంబంధించిన కొత్త షెడ్యూల్ తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని వారు తెలిపారు.

తూముకుంటలో ప్రత్యేక పారిశుద్ధ్యం

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం రూరల్ తూముకుంట పంచాయతీ తూముకుంట గ్రామంలో ప్రజలు ఆరోగ్య రీత్యా, ప్రజల శ్రేయస్సు కోసం శుక్రవారం పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప, పంచాయతీ సర్పంచ్ రత్నమ్మ చిక్కీరప్ప అదనపు కూలీలు ద్వారా, ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు.

కంటి పరీక్షా కేంద్రాలు చట్టపరంగా నిర్వహించాలి ..

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలోని అన్ని కంటి పరీక్షా కేంద్రాలు చట్టపరంగానే నిర్వహించుకోవాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పై రోజా బేగం తెలిపారు. శుక్రవారం పట్టణంలోని అక్షయ కంటి పరీక్ష కేంద్రం నేత్రాలయ కంటి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కింద రిజిస్టర్ చేసుకోవాలని సర్జన్ సదుపాయం లేనందున బయట బోర్డులో ఆపరేషన్లు చేయునట్లు ప్రదర్శించే రాదని, వాటిని వెంటనే తీసివేయాలని ఆదేశించారు. ఆప్తాలమిక్ డాక్టర్, సిబ్బంది వివరాలు, అర్హత సర్టిఫికెట్లు తో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్టపర్తి నందు తప్పక నమోదు చేసుకోవాలనిడ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనికేషన్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర నాయక్, డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ సెల్వియా సాల్మాన్, డిప్యూటీ డెమో ఆఫీసర్ బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు సేవ చేయుటలోనే దైవ సేవ

విశాలాంధ్ర-ధర్మవరం: రోగులకు సేవ చేయుటలోనే దైవ సేవ ఉంటుంది అని శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. శుక్రవారం సేవా సమితి తరపున ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు సహాయకులకు 380 మందికి భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లు వైద్యులు, నర్సుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్లు పంపిణీ చేశారు. కన్వీనర్ నామా ప్రసాద్ మాట్లాడుతూ నేటి కార్యక్రమానికి దాతగా కాకి ఉపేంద్రనాథ్ వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పుట్టపర్తి సత్యసాయిబాబా వారి దివ్య ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఆసక్తి గల దాతలు సెల్ నెంబర్ 9966047044కు గాని 903044065కు గాని సంప్రదించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తరపున కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

22న ఉచిత వైద్య చికిత్స శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో 112 వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు బంధనాదం నారాయణస్వామి జ్ఞాపకార్థం ధర్మపత్ని బంధనాదం లక్ష్మీ దేవమ్మ కుమారులు బంధనాదం వెంకటరమణ అండ్ బ్రదర్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన డాక్టర్లు వివేక్ కుళ్లయప్ప, వెంకటేశ్వర్లు, జైదీపునేత, సతీష్‌కుమార్, విట్టల్, ప్రణయ్ వైద్య చికిత్సలు అందిస్తారని, ఒక నెలకు సరిపడు మందులను ఉచితంగా ఇస్తామని, పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోఆరరు.

తారక్‌నాథ్ బ్యాంకుకు చేసిన సేవలు మరువరానివి ..

విశాలాంధ్ర-ధర్మవరం: ఎస్బిఐ-ఎస్‌యుఏసీ లీడర్ తారకనాథ్ చేసిన సేవలు మరువరానివని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ శశిధర్ కుమార్ తెలిపారు. తారక్ నాథ్ 21వ వర్ధంతి ను పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో 100 మందికి అన్నదానం నిర్వహించడం జరిగిందన్నారు. తదుపరి పోతుకుంట ఆర్ బి ఓ కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించి 50 మంది రక్తం ఇవ్వడం జరిగిందన్నారు. 25 సంవత్సరాల కిందట బ్యాంకుకు వారు ఎనలేని సేవలను అందించి, ఎస్బిఐ ఉద్యోగులకు అండగా నిలవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. కార్యక్రమం ధర్మవరం రీజినల్ కార్యదర్శులు రాజశేఖర్, చంద్రశేఖర్,, గోపాల్ నాయక్, ఉపాధ్యక్షులు ఖాదర్బాషా, ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత తారక్ నాథ్ కు బ్యాంకు ఉద్యోగులు, రీజనల్ మేనేజర్ శశిధర్ ప్రగాఢ సంతాపమును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, గీత, పట్టణంలోని ఎస్బిఐ బ్రాంచ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలు చేయడానికే రెవెన్యూ వ్యవస్థ .. : ఆర్డీఓ మహేష్

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజలకు సేవలు చేయడానికి రెవెన్యూ వ్యవస్థ నిరంతరం అందుబాటులో ఉంటుందని, రెవెన్యూ వ్యవస్థను అభివృద్ధి పరచడానికి రెవెన్యూ అధికారులు సిబ్బంది ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటారని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవమును ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రజలకు సేవ చేసే శాఖగా మిగిలిన అన్ని శాఖల కంటే ముందంజలో ఉంటుందని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కారంలో అధికారులు నిష్టతో పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే రెవెన్యూ సేవలపై కార్యాలయమునకు వచ్చిన కొంతమంది ప్రజలకు అవగాహన కూడా తప్పక కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో డిజిటల్ సేవల ప్రాముఖ్యతను వివరించడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ శాఖలో క్రింది స్థాయి నుండి పనిచేసే ప్రతి అధికారి ప్రజలకు అందించే సేవలు అనగా పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ వారసత్వ మార్పులు ఎన్ఓసి ఇతర సేవలను వేగంగా పారదర్శకంగా అందించాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖ అధికారులదేనని స్పష్టం చేశారు. అనంతరం రెవెన్యూ శాఖలో సుదీర్ఘంగా విధులు నిర్వర్తించి వీఆర్వోగా పదవీ విరమణ పొందిన హరి హర రావును ఘనంగా సన్మానించారు. రెవెన్యూ దినోత్సవం సందర్భంగా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు రెవిన్యూ శాఖ కట్టుబడి ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్ బాబు, ఏవో కతిన్ కుప్రా, డివిజనల్ ఇన్స్పెక్టర్లు అంజలి, మురళి, వీఆర్వోలు, వీఆర్ఏలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 21, జూన్ 2025

తల్లికి వందనం పథకం
అప్డేషన్ ప్రక్రియలు ఇబ్బందులు లేకుండా చేపట్టాలి

విశాలాంధ్ర-అనంతపురం: తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ, ఈకేవైసీ, వివిధ రకాల అప్డేషన్ ప్రక్రియలకు సంబంధించి బ్యాంకులు, పోస్టాఫీస్‌ల వద్ద ఇబ్బందులు లేకుండా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ, ఈకేవైసీ, వివిధ రకాల అప్డేషన్ ప్రక్రియలకు సంబంధించి ఎల్డిఎం నరేష్ రెడ్డి, వివిధ బ్యాంకుల జిల్లా కోఆర్డినేటర్లు, పోస్టాఫీస్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ అప్డేట్ చేయాలని, ఈకేవైసీ కావాలని, వివిధరకాల అప్డేషన్ జరుగుతోందని, ఎవరైనా పిల్లలు, తల్లులు చనిపోతే అప్డేషన్ మిగిలిపోయిన వారు ఆ ప్రక్రియల్ను చేసుకుంటున్నారని, ఈ ప్రక్రియలను పూర్తి చేసుకోవడానికి పిల్లలు, తల్లిదండ్రులు బ్యాంకులకు, పోస్టాఫీస్ లకు వస్తున్నారన్నారు. బ్యాంకులు, పోస్టాఫీస్‌ల వద్ద ఎలాంటి రద్దీ కాకుండా సమయాలను నిర్వహించాలని, అవసరమైతే అదనపు సమయాన్ని కేటాయించాలన్నారు. బ్యాంకులు, పోస్టాఫీస్ లలో

షిఫ్ట్ లను ఏర్పాటు చేసి సెక్యూరిటీని ఉపయోగించి క్యూలను మేనేజ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత బ్యాంకులు, పోస్టాఫీస్ అధికారులపై ఉందని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బ్యాంకులు, పోస్టాఫీస్ లను లీడ్ జిల్లా మేనేజర్ తనిఖీ చేయాలని, ఈ ప్రక్రియను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. ఇందులో ఎలాంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

యోగా దినోత్సవం విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో ఈనెల 21వ తేదీ శనివారం నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్లమరం చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు గాజుల సురేష్ తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు సంఘం ఆధ్వర్యంలో యోగ పై అవగాహనను బైక్ ర్యాలీగా నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్సన్ జండా ఊపి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ యోగా కార్యక్రమం నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. యోగ అనేది మానవ జీవన విధానంలో ఎంతో ప్రాముఖ్యతను ప్రాధాన్యతను సంతరించుకుంటుందని తెలిపారు. విశ్వదీప సేవా సంఘం వారు చేస్తున్న కార్యక్రమాల పట్ల కూడా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వదీప సేవా సంఘం చంద్రశేఖర్ రెడ్డి, ఓబులయ్య ,ప్రభాకర్ రెడ్డి ,మాధవ, జూజర్ రఘు, కేశవరెడ్డి, శేషు, సుబ్రహ్మణ్యం, నాగార్జున, ఆ, సూరి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై కన్నెర్ర స్పందించని పంచాయతీ కార్యదర్శి

విశాలాంధ్ర-అమరాపురం: మండల కేంద్రంలోనిపై ఇందిరమ్మ కాలనీలో స్వచ్ఛతకు దూరం ఇది డ్రైనేజీ సమస్య అనడం అలానే కొనసాగించడం ఈ తతంగం దీర్ఘకాల నిర్లక్ష్యంగా కొనసాగుతోంది. ఈ విషయంపై పలుమార్లు స్థానిక పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కు ఎంతోమంది విషయం తెలిపినా! తెలిపిన రోజు అలా రావడంతో తూతూ మంత్రంగా స్వచ్ఛత ఫోటోలకు అతుక్కుపోవడం జరుగుతోంది. ఇలానే గతంలో కూడా ఎక్కడో చెరువులో గుంతలో

ఫోటోలు ఫోజులిచ్చి స్వచ్ఛ్ ఆంధ్ర అంటూ ఫోజులు ఇవ్వడం మండల ప్రజలకు తెలిసిందే. స్థానిక సర్పంచ్ వాగేష్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీ ఏర్పాటు అయిన విషయం తెలిసిందే. ఈ కాలేనీపై ప్రత్యేక శ్రద్ధ వహించడం గమనార్హం. అధికారులే కావాలనే ఈ సమస్య పరిష్కరించకుండా నిర్లక్ష్య వహిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఈ స్వచ్ఛతపై స్థానిక అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదంటూ అక్కడున్న యువకులు ఎంపీడీవో రామారావుకు స్వచ్ఛత సమస్యపై వినతి పత్రం అందజేశారు. త్వరలో ఈ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి మండలాధ్యక్షుడు హరీష్, మంజునాథ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారును కలిసిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-కణేకల్లు : కణేకల్ మండల తహసిల్దార్‌గా బాధ్యలు చేపట్టిన బ్రమ్మయ్యను శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షులు కురుభ తిప్పేస్వామి, పార్టీ ప్రముఖ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలియజేశారు. ప్రతి అభ్యర్థనను న్యాయంగా పరిశీలించి పరిష్కరిస్తానని తహసిల్దార్ హామీ ఇచ్చారు.

పండ్ల మొక్కల కోసం దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: పండ్ల తోటల పెంపకం చేపట్టే రైతులకు మేలు జాతి మొక్కలు అందిస్తున్నట్లు ఆర్డిటి ఎకాలజి టీం సభ్యులు శ్రీనివాస్ నాయక్ తెలిపారు. కంబదూరు మండల పరిధిలోని రైతులకు మామిడి, నేరేడు,టెంకాయ చెట్లు, అందిస్తున్నామన్నారు. మామిడిలో అన్ని రకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అల్లనేరేడు కూడా అన్ని రకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మామిడిలో బాదామి రకం మొక్క రూ.100లు, కేసరి రూ.100లు, దాసరి రూ.100లు, బెనిషరూ.85లు, మల్లిక రూ.100, అల్లనేరేడు రూ.80లు, కోకోనట్ రూ.80లు, మహాగని రూ. 35లు, నిమ్మ రూ.45లు, జామ రూ.40లు, పెద్ద పనస రూ.100లు ఒక్కో మొక్కకు ధర రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులుకు మాతృవియోగం

విశాలాంధ్ర-గుంతకల్లు: గుంతకల్ పట్టణంలో ఉన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు తల్లి శకుంతలమ్మ (82) వయోభారంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న సిపిఐ డివిజన్ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి బి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప మరియు పార్టీ నాయకులు నివాళి అర్పించడం జరిగింది. అదేవిధంగా ప్రజాసంఘాల నాయకులు. పలువురు పట్టణ ప్రజలు నివాళులర్పించడం జరిగింది.

విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రభుత్వం పంపిణీ చేసిన రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను విద్యార్థులకు శుక్రవారం గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మేక నాగరాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రహంతుల్లా, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నాగరాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు వితరణ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని కొళగానహళ్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్థానిక టీడీపీ నాయకుడు కే.ప్రభాకర నాయుడు పెన్నులను వితరణ చేశారు. శుక్రవారం పాఠశాలకు వెళ్లి తన సోంత ఖర్చులతో దాదాపు 250 మంది విద్యార్థులకు పెన్నులు వితరణ చేశారు. విదార్థులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బోయ ప్రభాకర్, సత్యనారయణ సత్యనారయణ తదితరలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి పైప్ లైన్ ఏర్పాటు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం బూదగవి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ, 2.50 లక్షల రూపాయల వ్యయంతో మంత్రి పయ్యావుల కేశవ్ మరియు పయ్యావుల శ్రీనివాసుల సహకారంతో నూతన పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టినట్లు గ్రామ మాజీ సర్పంచ్ మరియు టిడిపి నాయకులు చిరంజీవి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనేక రోజులుగా తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని సుంకలమ్మ దేవస్థానం నుండి బీసీ కాలనీ వరకు నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయడం వల్ల నీటి సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. నీటి సమస్య పరిష్కారానికి మంత్రి పయ్యావుల కేశవ్ సహకారం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యదర్శి శ్రీరాములు, టిడిపి నాయకులు భీమన్న, చక్రి, అఖిల్ తిమ్మప్ప, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల దీక్షకు సంఘీభావం

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలో ఇంజనీరింగ్ కార్మికులుకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సంఘం జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్ నియోజకవర్గం యువ నాయకుడు ఎన్. గాదిలింగేశ్వర బాబు (చిన్న బాబు) వైస్సార్సీపీ జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షులు బి.సుంకప్ప, వైస్సార్సీపీ 3వ వార్డ్ ఇంచార్జ్ శేఖర్, నాగసముద్రం సర్పంచ్ నరసింహులు,నక్కనదొడ్డి ఎంపిటిసి జింకల రామాంజనేయులు, వైస్సార్సీపీ పట్టణ వైస్ ప్రెసిడెంట్ యూ. హనుమేష్, వెంకటం పల్లి సీనియర్ నాయకులు లౌక్యనాయక్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు సుంకన్న, గుండాల గోపాల్, మైనారిటీ నాయకులు హాజీ సంఘీభావం తెలిపారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మల్లేష్, నాయకులు టీజీ సురేష్, సురేంద్ర పాల్గొన్నారు.

టీడీపీ ఎన్నికల పరిశీలకులుగా ఆదినారాయణ

విశాలాంధ్ర-శింగనమల: తెలుగుదేశం పార్టీ రాప్తాడు నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా కేంద్ర కార్యాలయం నుండి అందిన సమాచారం మేరకు యం.ఆదినారాయణ ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు యాదవ్ లు రాప్తాడు నియోజకవర్గం సంస్థగ పై ఎన్నికల పరిశీలకులుగా నియమించారని తెలిపారు, శింగనమల నియోజకవర్గం శాసనసభ్యురాలు బండారు శ్రావణిశ్రీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన తెలుగుదేశం పార్టీ మండల కమిటీ, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్, గ్రామ కమిటీ, బుత్ కన్వీనర్ల ఎంపిక ప్రక్రియను తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కదిరి: ప్రవేట్ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు అమ్ముతున్నా పట్టించుకోని తనకేమి పట్టనట్లు వ్యవహా రిస్తున్నఎంఈఓపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ ఎస్ ఎస్ యు ఐ, పి ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘ నాయకులు అరుణ్, ఉపేంద్ర కలిసి తహసీల్దార్ మురళీ కృష్ణ కు వినతి పత్రాన్ని అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలలో పుస్తకాలు యూనిఫామ్స్, షూస్ స్టేషనరీ అమ్ముతుతూ,ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎస్‌యుఐ నాయకులు విజయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దళితునిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-నార్పల: మండల కేంద్ర పరిధిలోని దుర్గం గ్రామం లోని ఎస్సీ కాలనీవాసి అయిన కే. చంద్రమోహన్ గొర్రెల కాపరిగా పనిచేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నాడు. సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో పూలకుంట గ్రామానికి చెందిన బోయ రమేష్, బోయ భూషణ, బోయ అనిల్, కురువ ఓబులేసు, అను వారు దళిత కులానికి చెందిన కే చంద్రమోహన్ పై విచక్షణా రహితంగా దాడి చేసి, రాళ్లతో చంపడానికి ప్రయత్నం చేశారని, అదేసమయంలో అటువైపు నుంచి వస్తున్న చంద్రమోహన్ భార్య కె. మంజుల మరియు చెల్లెలి ప్రసన్న రక్త గాయాలతో ఉన్న బాధితున్ని వెంటనే అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అడ్మిట్ చేపించారని కమిటీ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఏపీ

ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ సభ్యులు బాధితున్ని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. నిరుపేద దళితుని మీద విచక్షణ రహితంగా చేసిన దాడిలో చెయ్యి విరిగిందని, చెవికి బలమైన గాయాలు తగిలి 8 కుట్లు పడ్డాయని, ఒళ్లంతా రక్త గాయాలు అయ్యాయని ఏపీఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి తెలిపారు. ఈ ఘటన జరిగి నాలుగు రోజులు అవుతున్న పోలీసు యంత్రాంగం వారు ఎటువంటి విచారణ కానీ, కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, అటెంప్ట్ మర్డర్ కేస్ నమోదు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. బాధితునికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనుగా రామాంజనేయులు, యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి చంద్రశేఖర్, రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు తూముచెర్ల సాకే నరసింహులు, గూగూడు సాయి, సూరి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మండల కమిటీలు ఎంపిక

విశాలాంధ్ర-రాప్తాడు : నియోజకవర్గంలోని ఆరు మండలాలకు కమిటీలను ఎమ్మెల్యే పరిటాల సునీత శుక్రవారం రామగిరి మండలం తిరుమల దేవర దేవస్థానంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. రాప్తాడు మండల కన్వీనరుగా పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శిగా దగ్గుబాటి శీనా, కనగానపల్లి మండల కన్వీనరుగా యాతం పోతులయ్య, ప్రధాన కార్యదర్శిగా పతకమూరి ఆంజనేయులు, ఆత్మకూరు మండల కన్వీనరుగా బోయ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా నరసింహ చౌదరి, అనంతపురం రూరల్ మండల కన్వీనరుగా జింకా సూర్య నారాయణ, ప్రధాన కార్యదర్శిగా శెక్షావలి నాయుడు, రామగిరి మండల కన్వీనరుగా కురుబ సుధాకర్, చెన్నేకొత్తపల్లి మండల కన్వీనరుగా ముత్యాల రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముత్యాలప్పను ఎంపిక చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఇప్పటికే మీ సొంత బాబాయిని రప్ప రప్ప కోసింది చాల్లేదా అని, ఇప్పుడు కార్యకర్తలను కూడా రెచ్చగొట్టడం సరైనది కాదని మాజీ సీఎం జగన్ కు హితవు పలికారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. రాప్తాడు నియోజకవర్గం మిగిలిన నియోజకవర్గాల కన్నా భిన్నమని, ఇక్కడ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు ప్రజల్ని, పార్టీ కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులు పెట్టారన్నారు. చాలామంది సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని కూడా పార్టీ కోసం నిలబడ్డారని, వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. చాలా గ్రామాల్లో పార్టీ కోసం పనిచేసే వారికి ఆర్థికంగా లబ్ధి చేకూరే విధంగా కొన్ని పనులు చేశామని, ఇంకా చాలా మందికి చేయాల్సి ఉందన్నారు. కొంతమంది పార్టీలో ఉంటూ ఇక్కడ సమాచారాన్ని బయటకు పంపుతున్నారని అలాంటివారిని ఉపేక్షించమన్నారు. వైసిపి నాయకులు నియోజకవర్గంలో చేస్తున్న అలజడులు, ప్రచారాలను ఖండించడంలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. అదేవిధంగా టిడిపిలో ఉంటూ వైసీపీతో దోస్తీ చేస్తున్నారని పార్టీపరంగా కుమ్మక్కై రాజకీయాలు చేస్తే చర్యలు తప్పవన్నారు. జగన్ చేసిన వ్యాఖ్యలను సీఎం చంద్రబాబు సీరియస్‌గా తీసుకోవాలని, ఇలాంటి వారిని కఠినంగా శిక్షించకపోతే సమాజంలో చాలా అనర్థాలు ఉంటాయన్నారు. పార్టీ పరిశీలకులు ఆదోని కృష్ణమ్మ, మస్తాన్ యాదవ్, మంగలి ఆదినారాయణలు మాట్లాడుతూ టిడిపి చాలా బలంగా ఉందని ఎమ్మెల్యే సునీత ఆధ్వర్యంలో ఇంకా పార్టీని బలోపేతం చేయాలన్నారు కష్టపడ్డా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.

గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల శ్రద్ధను కనపరచాలి

విశాలాంధ్ర - ధర్మవరం : గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల శ్రద్ధను తప్పక కనపరచాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప, కార్యదర్శి మంజునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివానగర్ లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌతమి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు నెలవారి చెకప్పులను తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి విరాళా దాతగా సంస్థ డైరెక్టర్ రాంప్రసాద్ వ్యవహరించడం పట్ల కమిటీ వారు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. భాగంగా ఎడ్యుకేషన్ ఏపీ ఫణి మెరిట్ టెస్ట్ నందు రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించిన దాసరి లలితేష్, ఉక్కిసల ఓబులేసులు అభినందించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌతమి మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జగ్గా వేణుగోపాల్ ,సహకారదర్శి రామకృష్ణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగా దినోత్సవంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-సంబులపూలకుంట: మండల పరిధిలోని ధనియానిచెరువు గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. యోగా యొక్క ఆవశ్యకతను,ఉపయోగాలను ప్రజలకు వివరించారు. ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ రియాజ్, రామాంజులు, దివాకర్,రమణ నాయక్,బాబాజాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెవిన్యూ డే

విశాలాంధ్ర-నార్పల: రెవెన్యూ, సేవలకు సంబంధించిన రికార్డుల గురించి ప్రజలకు అవగాహన డిప్యూటీ తహసీల్దార్ కల్పించారు. రెవిన్యూ శాఖ యొక్క గత వైభవము గురించి, కాలక్రమేణా ప్రజలకు సేవలు అందించుటలో వచ్చిన మార్పుల గురించి క్లుప్తంగా వివరించారు. రెవిన్యూ శాఖ నిరంతరము ప్రజా సేవలలో రెవిన్యూ శాఖ చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. రెవిన్యూ శాఖ భవిష్యత్తులో ప్రజలకు ఇంకా బాగా సేవలందించుటలో సలహాలు సూచనలు ఇవ్వాలని, ఇచ్చిన సలహాలను స్వీకరించుటకు రెవిన్యూ శాఖ ఎల్లప్పుడూ సిద్ధముగా ఉంటుందని డిప్యూటీ తహసీల్దార్ ప్రజలకు సూచించారు. రెవిన్యూ శాఖలో విధి నిర్వహణలో విశేష సేవలను అందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు రెవిన్యూ అధికారులను ఘనంగా సన్మానించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయ పరిధిలో విధులు నిర్వహిస్తూ విశేష సేవలను అందించిన మండల సర్వేయర్ నకు,గ్రామ రెవిన్యూ అధికారులకు, గ్రామ సర్వేయర్లకు, కంప్యూటర్ ఆపరేటర్ కు ప్రశంసా పత్రములను అందజేసారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సిబ్బంది, గ్రామ సచివాలయ సర్వేయర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు నెలలుగా తాగునీరు లేదు..

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండల పరిధిలోని గంగాళపురం గ్రామంలో గత నాలుగు నెలల నుంచి త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న పల్లె ప్రజలు. త్రాగునీరు కోసం మూడు కిలోమీటర్లు నడిచి ఎడ్లబండలలో డ్రమ్ములలో వేదవతి హగిరి నీరు తెచ్చి వాడుకుంటున్న వైనం అధికారులకు తెలిపిన పెద్దలకు తెలిపిన ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు చెబుతున్నారు. ఇకనైనా అధికారులు ఈ గంగాళపురం పల్లెకు నీటి సౌకర్యం కల్పించాలని గంగాళాపురం ప్రజలు అధికారులకు కోరుతున్నారు.

యోగాను జయప్రదం చేయండి : జడ్పీటీసీ

విశాలాంధ్ర - ఆగళి : ఆగళి మండలకేంద్రంలో శనివారం నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగాను జయప్రదం చేయాలని జడ్పీటీసీ ఉమేష్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి సరేంద్రమోడీ ఐక్యరాజ్య సమితిలో యోగాను ప్రతిపాదించగా ప్రపంచ దేశాలు ఈ ప్రతిపాదన ఆమోదించడంతో ఐక్యరాజ్య సమితి 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలో పెద్ద ఎత్తున 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరపడానికి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రజలు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు, అన్ని శాఖల అధికారులు, కూటమి నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదవేంద్ర ఏపీవో మంజునాథ్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శిల్పాకంచుయాదవ్, శివరాములు, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్, సర్పంచ్ నరసింహమూర్తి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రెవిన్యూ దినోత్సవం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని తహసిల్దార్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతాపరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ డే దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అసలు రెవెన్యూ డిపార్ట్మెంట్ ఏ విధంగా ప్రాచుర్యంలోకి వచ్చింది అన్న విషయాలను ఆయన వివరించారు. ఏ సర్టిఫికెట్ కావాలన్నా, ఫ్యామిలీ సర్టిఫికెట్, రేషన్ కార్డు, తాసిల్దార్ కార్యాలయంలో సాధ్యం అవుతుందన్నారు. కాగా కార్యాలయానికి వచ్చిన ప్రజలు సంయమనముతో రెవెన్యూ అధికారుల వద్ద తమ పనులు చేయించుకోవాలన్నారు. అనంతరం రైతులతో ఒక్కొక్కరిని పూలదండ, శాలువాలతో సత్కరింపజేశారు. ఓబులాపురానికి చెందిన విశ్రాంత విఆర్ఓ పుల్లారెడ్డిని మొదటిగా పూలదండ శాలవతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన పెద్ద కేకును విఆర్ఓలు, విఆర్ఏలతో కట్ చేయించి అందరికీ అందజేశారు. ఆర్ఐ కిష్టప్ప, మండల సర్వేయర్ శేషు సాయి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

కణేకల్ హరిజనవాడకు గ్రహణం

విశాలాంధ్ర- కణేకల్లు: కనేకల్ గ్రామంలోని సంజయ్ నగర్‌లోని హరిజన వాడకు గ్రహణం పట్టింది. ఎన్నో సంవత్సరాల నుండి సంజయ్ నగర్‌కు సరైన రోడ్డు వసతి లేదు, వీధిలైట్స్ కూడా సరిగా లేవు, డ్రైనేజీలు అయితే చెప్పాల్సిన అవసరం లేదు ఎక్కడ చూసినా దుర్గంతో నిండిన డ్రైనేజీలు, ఇండ్ల దగ్గర కూడా డ్రైనేజీలు చెరండిలు లేవు, చివరికు స్మశాన వాటికి కూడా దారి లేదు, పిల్లలు చదువుకునే బడి దగ్గర కూడా గ్రౌండ్ లేక పక్కనున్న అగర్బత్తి ఫ్యాక్టరీ గోడౌన్ రేపు మాపో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న దానిలో నుంచి పాము పుట్రా వస్తున్నాయని పాఠశాల ఉపాధ్యాయులు కూడా చెబుతున్నారు, అందుకే సంజయ్ నగర్ హరిజనవాడకు గ్రహణం పట్టిందని అక్కడున్న ప్రజలు చెబుతున్నారు, ఇకనైనా అధికారులు సంజయ్ నగర్ లో సమస్యలను తీర్చి సరైన దారిని ఏర్పాటు చేయాలని అలాగే విద్యుత్తు లైట్లు కూడా ఏర్పాటు చేయాలని డ్రైనేజీలు కట్టించి చేరండిలు ఉండేటట్టు చేయాలని దుర్గంధంతో నిండిన గుంతలు శుభ్రం చేయాలని అలాగే పాఠశాల దగ్గర ఉన్న ఆ గోడను కూడా తీసివేసి పిల్లలకు సదుపాయాలు ఉండేలా కల్పించాలని హరిజనవాడలోని ప్రజలు తెలుపుతున్నారు.

శ్రీధరఘట్ట పశువైద్యాధికారిగా మన్మోహ రెడ్డి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని శ్రీధరఘట్ట గ్రామంలో పశువైద్యాధికారిగా మన్మోహరెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. గతంలో పశువైద్యాధికారిగా పనిచేస్తున్నా మృదుల రెండేళ్ల క్రితం బదిలీపై వెళ్లింది అప్పటి నుండి ఖాళీగా ఉన్న పోస్టును ఉన్నత అధికారులు భర్తీ చేశారు. శ్రీసత్య సాయి జిల్లా నుండి బదీలపై శ్రీధరఘట్ట పశువైద్యశాలకు బదిలి చేయడంతో శుక్రవారం మన్మోహరెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. రైతులకు అందుబాటలో ఉంటానని తెలిపారు.

గూగూడు కుళ్లాయి స్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-నార్పల: మండల కేంద్ర పరిధిలో వెలసిన శ్రీ గూగూడు కుళ్లాయి స్వామి హుండీ లెక్కింపు శుక్రవారం ఆలయ కార్యనిర్వహణాధికారి సాకేతాపురంశోభ, ఆధ్వర్యంలో నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి హుండీ ఆదాయం రూ. 16,53,672 వచ్చిందని ఈవో తెలిపారు. ఈ హుండీ లెక్కింపు ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు.

యోగా దినోత్సవంను విజయ వంతం చేయండి

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న యోగా కార్యక్రమాలను కూటమి నాయకులు, సభ్యులు, అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని మండల టిడిపి కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి పిలుపు ఇచ్చారు, భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీమరియు నవ్యాంధ్రప్రదేశ్ రూపశిల్పి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నేడు శనివారం ఉదయం విశాఖపట్నం నందు యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 06గంటలకు గోరంట్ల పట్టణ కేంద్రం నందు గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మాధవరాయ దేవస్థానం ఆవరణంలో యోగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు,గోరంట్ల మండల కూటమి ప్రజా ప్రతినిధులు అందరూ కార్యక్రమానికి హాజరై కార్యక్రమ విజయవంతం చేయాలని కోరారు.

రొద్దంలో ఆలయ బోర్డ్ ధ్వంసం

విశాలాంధ-రొద్దం: మండల కేంద్రం నడి బొడ్డున వెలసిన రుక్మిణి పాండు రంగ దేవాలయం బోర్డును నరసింహారెడ్డి ధ్వంసం చేశారని స్థానికులు ఆరోపించారు వారు తెలిపి న వివరాల మేరకు గతంలో కూడా విగ్రహాలను తొలగించడానికి ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డు తగిలి తగిన బుద్ధి చెప్పారు ఆయన పదే పదే ఆలయం దాడులు చేపడుతున్నా డిని అధికారులు స్పందించి అతనిది చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవం

విశాలాంధ్ర-చిలమత్తూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవిన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా తహసిల్దార్ నటరాజన్ రెవిన్యూ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన పలువురికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి రెవిన్యూ సమస్యలను తీరుస్తామని ప్రతిజ్ఞ చేశారు. డిప్యూటీ తహసిల్దార్ జగన్నాథ్, ఆర్ఐ నేలకోటప్ప, విఆర్వోలు తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దళిత సర్పంచ్‌ను అవమానించిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : కర్నూలు జిల్లా ఆదోని మండలం ధానాపురం గ్రామంలో జూన్ 16న కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనకు సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా జరిగిన సభలో సర్పంచ్ చంద్రశేఖర్‌ను వేదికపై (కట్ట) దళితుడు కాబట్టి రాదులే అని సంబోదిస్తూ సభ నిర్వహించిన బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి, టిడిపినాయకులు గుడిసె కృష్ణమ్మలపై ఎస్టీ, ఎస్సి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వజ్రకరూరు మండలం చాబాల గ్రామ సర్పంచ్ వైసీపీ జిల్లా కార్యదర్శి మల్లెల జగదీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే పార్థసారథి సభను ప్రారంభించి మాట్లాడే మధ్యలో వేదికపైనే సర్పంచ్‌కు సంబందించి ప్రస్తావన చేస్తూ క్రిస్టియనా అని అడిగాడు. ఎస్సీ కాబట్టి వేదికపైకి రాడు అని టిడిపి పార్టీ రాష్ట్ర నాయకురాలు గుడిసె కృష్ణమ్మ గుసగుసగా చెప్పడం, దానికి ఎలాంటి రియాక్షన్ లేకుండానే ఎమ్మెల్యే మిన్నకుండం చూస్తే దళితుల పట్ల బిజెపి వైఖరి స్పష్టంగా కనబడుతుందని విమర్శించారు. గుడిసె కిష్టమ్మ పై సుమోటోగా ఎస్సీ ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు.